క్లుప్తంగా

పథకాలు వివరిస్తూ.. ఓట్లు అభ్యర్థిస్తూ



పోలవరం రూరల్ : గూటాలలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ వెంకటరెడ్డి, నాయకులు

పోలవరం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ.. ఓట్లు అభ్యర్థిస్తూ పోలవరం మండలంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి తెల్లం రాజ్యలక్ష్మి, కారుమూరి సునీల్‌కుమార్‌ను గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గూటాల గ్రామంలో ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ఓట్లు అభ్యర్థించారు. పార్టీ నాయకులు మైగాపుల దుర్గాప్రసాద్, ఎంపీటీసీ దెగపాటి హరిరామ కృష్ణ, గూటాల సొసైటీ అధ్యక్షుడు సుంకర అంజిబాబు, కరిబండి సుబ్బారావు, జల్లేపల్లి శివ రామకృష్ణ, ఎస్ కొండబాబు, గంటా శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా వైఎస్సార్ సీపీ శ్రేణుల ప్రచారం



కొయ్యలగూడెం : కన్నాపురంలో పార్టీ మేనిఫెస్టోతో ప్రచారం చేస్తున్న నాయకులు

కొయ్యలగూడెం: వాతావరణం చల్లబడడంతో వైఎస్సార్ సీపీ శ్రేణులు ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం మండల వ్యాప్తంగా ఉదయం నుంచి రాత్రి నిర్ణీత సమయం వరకు ప్రచారం చేశారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కారుమూరి సునీల్, తెల్లం రాజ్యలక్ష్మిలను ఫ్యాను గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని కోరారు. కన్నాపురం ఓటర్లు తమను ఆప్యాయంగా పలకరిస్తున్న తీరును బట్టి ఇప్పటికే వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయమైనట్టు తెలుస్తోందని జిల్లా విద్యార్థి విభాగం జనరల్ సెక్రటరీ, మండల సోషల్ మీడియా కన్వీనర్ సొంగ రాకేష్ తెలిపారు. పార్టీ మేనిఫెస్టో ప్రతులను ఓటర్లకు అందజేశారు. డాక్టర్ శ్రీను, కాటుబోయిన సురేష్, విప్పే మోహన్, పల్లి కొండమధు, బి.శేఖర్, పాకనాటి సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.


బొర్రంపాలెంలో తీరిన రహదారి కష్టాలు



బొర్రంపాలెంలో ప్రధాన రహదారిపై భారీ గొయ్యి (ఫైల్)



బొర్రంపాలెంలో ప్రధాన సీసీ డబుల్ లైన్ రోడ్డు (నేడు)



బచ్చు నందకుమార్,

టి.నరసాపురం: మండలంలో వ్యాపార కేంద్రంగా ఉన్న బొర్రంపాలెంలో ప్రజలు, వ్యాపారులకు రహదారి కష్టాలు తీరాయి. ఎన్నికల హామీలో భాగంగా వైఎస్సార్ సీపీ నేత, జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణరాజు రెండేళ్ల క్రితం రూ.1.60 కోట్లు మంజూరు చేయించారు. గ్రామం పొడవునా దాదాపు ఒక కిలో మీటరు సీసీ డబుల్ రోడ్డు నిర్మించారు. దీంతో గ్రామస్తులు, వ్యాపారులు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బచ్చు నందకుమార్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ హయాంలో ఇచ్చి హామీ నెరవేర్చకపోవడంతో రోడ్డు గోతులతో ఇబ్బందులు పడ్డామని, ప్రమాదాల భారిన పడ్డామని గుర్తుచేసుకుంటున్నారు. వైఎస్సార్ సీపీకే ఈ ఎన్నికల్లో అండగా నిలుస్తామని చెబుతున్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి

దెందులూరు: కొత్తూరులో గురువారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఈవీఎం, వీవీప్యాట్ మిషన్ల నమూనాలతో ఇంటింటికీ వెళ్లి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. సర్పంచ్ బోదుల స్వరూప్, సొసైటీ మాజీ చైర్మన్ డీఎన్‌వీడీ ప్రసాద్ (బజ్జి), ఐటీ విభాగం జిల్లా చైర్మన్ గూడపాటి పవన్‌కుమార్, ఎంపీటీసీ సున్నా నరేష్, పార్టీ మండల అధ్యక్షులు తలారి రామకృష్ణ, బత్రాజు సత్యనారాయణ, బుద్దా అర్జున, నాయకులు డీవీఆర్‌కే చౌదరి, సురేష్, బీసెట్టి నూకరాజు, కార్యకర్తలు ఉన్నారు.

జగనన్నతోనే పేదల జీవితాల్లో వెలుగు



లక్ష్మడుగూడెంలో పొగాకు పనులు చేస్తూ ప్రచారం చేస్తున్న అభ్యర్థి రాజ్యలక్ష్మి



కొమ్ముగూడెంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు, అభ్యర్థి రాజ్యలక్ష్మి

ఎమ్మెల్యే బాలరాజు, అభ్యర్థి రాజ్యలక్ష్మి

బుట్టాయగూడెం: ముఖ్యమంత్రిగా జగనన్నను మళ్లీ గెలిపించుకుందాం.. సంక్షేమాన్ని సాధించుకుందాం అని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి అన్నారు. బుట్టాయగూడెం మండలంలోని పలు గ్రామాల్లో గురువారం వారు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాలరాజు, రాజ్యలక్ష్మిలు మాట్లాడుతూ చంద్రబాబు బూటకపు హామీలను నమ్మి మోస పోవద్దని ఓటర్లను కోరారు. చంద్రబాబు గత ఎన్నికల్లో 600 హామీలిచ్చి ప్రజలను మోసం చేశారని గుర్తుచేశారు. మళ్లీ కుట్రపూరిత రాజకీయాలతో అబద్దపు హామీలతో మోసం చేసేందుకు రాబోతున్నారని వివరించారు. రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకూ జగన్ వల్లే మేలు జరిగిందన్నారు. సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీకి ప్రజలు అండగా ఉండాలన్నారు. ఎమ్మెల్యేగా రాజ్యలక్ష్మిని, ఎంపీగా కారుమూరి సునీల్ అఖండ విజయంతో గెలిపించాలని కోరారు. పార్టీ శ్రేణులంతా సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు, ట్రాక్టర్లలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే బాలరాజు, రాజ్యలక్ష్మి దంపతులకు అడుగడుగునా మహిళలు హారతులు పట్టి ఆశీర్వదించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు, జెడ్పీటీసీ మొడియం రామతులసి, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ బాజీ, వైస్ ఎంపీపీలు కుక్కల వరలక్ష్మి గగ్గులోతు మోహన్‌రావు, సొసైటీ అధ్యక్షుడు కలగర నాని, పార్టీ సీనియర్ నాయకులు రేపాకుల చంద్రం, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బూత్ కన్వీనర్‌లు, సచివాలయ కన్వీనర్‌లు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహిళా అభ్యర్థిని రాజ్యలక్ష్మిని ఆశీర్వదించండి

బుట్టాయగూడెం: పోలవరం నియోజకవర్గంలో మొదటిసారిగా ఒక మహిళా అభ్యర్థినిగా తన భార్య తెల్లం రాజ్యలక్ష్మి పోటీ చేసే అవకాశాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కల్పించారని, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆమెను గెలిపించాలని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు కోరారు. బుట్టాయగూడెం మండలం కొమ్ముగూడెంలో ఆయన గురువారం విలేకర్లతో మాట్లాడారు. పోలవరం నియోజకవర్గం ఏర్పడి 52 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఇప్పటివరకూ ఒక్క మహిళ కూడా ఎమ్మెల్యేగా గెలుపొందింది లేదని చెప్పారు. ఈ ఎన్నికల్లో రాజ్యలక్ష్మి గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తుందని తెలిపారు. తాను దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో అతి చిన్నవయస్సులోనే ఎమ్మెల్యేగా గెలుపొందానని, నాటి నుంచీ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశాని వివరించారు. తనపై కుట్ర రాజకీయాలు చేస్తున్నారని, బాలరాజు అంటే ప్రత్యర్థులకు భయమని అన్నారు. బాలరాజు కుటుంబం ప్రజాసేవకే అంకితమైందని చెప్పారు. తమ పాలనలో నియోజకవర్గంలోని శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని వివరించారు. 2004 పూర్వం ఈ ప్రాంతంలో అన్నదమ్ములుగా ఉండాల్సిన గిరిజన, గిరిజనేతరుల మధ్య భూ వివాదాలు చెలరేగి ఎవరికీ మనశ్శాంతి లేకుండా ఉండేదని గుర్తుచేశారు. ఈ పరిస్థితులను చక్కదిద్దేందుకు ఆయన చేసిన కృషిని వివరించారు. ప్రస్తుతం ప్రత్యర్థి అభ్యర్థి సెటిల్‌మెంట్‌లు, దందాలు చేస్తూ మళ్లీ భూ వివాదాలకు ఆద్యం పోసే అవకాశం ఉందని హెచ్చరించారు. పోలవరంలో భూ వివాదాలకు తావులేకుండా ప్రశాంతమైన పోలవరం కావాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీ జెండా ఎగరాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. రాజ్యలక్ష్మిని గెలిపించాలని చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, టీడీపీ అక్రమ పొత్తు

- వైఎస్సార్‌సీపీ అభ్యర్థి విజయరాజు
- కాంగ్రెస్ అభ్యర్థి ఎలీజాతో టీడీపీ అభ్యర్థి రోషన్ మంతనాలు



కామవరపుకోటలో సమావేశంలో మాట్లాడుతున్న కంభం విజయరాజు

కామవరపుకోట/చింతలపూడి : ఎన్నికల్లో గెలవలేమన్న భయంతో టీడీపీ కూటమి అభ్యర్థి సొంగా రోషన్ కుమార్, కాంగ్రెస్ అభ్యర్థి ఉన్నమట్ల ఎలీజాలు కుమ్మక్కై నియోజకవర్గంలో తనను ఓడించడానికి కుట్రలు పన్నుతున్నారని వైఎస్సార్ సీపీ అభ్యర్థి కంభం విజయరాజు ఆరోపించారు. ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా అన్న చందంగా ఒకపక్క చంద్రబాబు జనసేన, బీజేపీతో పొత్తు పెట్టుకుని వస్తుంటే చింతలపూడిలో టీడీపీ అభ్యర్థి సొంగా రోషన్ కాంగ్రెస్‌తో రహస్యంగా అనైతిక పొత్తు పెట్టు కున్నారని అన్నారు. కామవరపుకోటలో గురువారం రాత్రి ఆయన విలేకర్లతో మాట్లాడారు. చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా క్యాంప్ కార్యాలయానికి రోషన్ కుమార్ వచ్చి ఎలీజాతో మంతనాలు చేసి వెళ్తున్న వీడియోను విజయరాజు మీడియా ముందు ప్రదర్శించారు. టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చాయని ఆరోపించారు. ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న ఎలీజా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా 25 ఏళ్లు వెనక్కు నెట్టారని విమర్శించారు. అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం నుంచి నిధులు మంజూరై వచ్చినా కమీషన్లకు అలవాటు పడి కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించారని తెలిపారు. ఎలీజా కమీషన్ల బాధను తట్టుకోలేక కాంట్రాక్టర్లు పనులు చేయకుండా వెనక్కు వెళ్లిపోయారని ఆరోపించారు. తన పదవీకాలంలో సంపాదించిన కోట్లాది రూపాయల అక్రమ సంపాదనతో టీడీపీ అభ్యర్థి రోషన్‌కుమార్‌ను అడ్డు పెట్టుకుని తనను ఓడించడానికి ఉత్సాహ పడుతున్నారని తెలిపారు. ప్రజలు వీరి అక్రమ సంబంధాన్ని గమనించాలని కోరారు. నియోజకవర్గ ప్రజలు రహదారులు, డ్రెయిన్లు లేక ఇబ్బందులు పడుతున్నారంటే.. దానికి ఎమ్మెల్యే ఎలీజా కారణమన్నారు. గత పాలకులు అవినీతిని గమనించి అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించాలని , గెలిచిన ఆరు నెలల్లో రహదారులు అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆళ్ల నానికి ఏపీ పాస్టర్స్ ఫెలోషిప్ మద్దతు



నానికి మద్దతు చెబుతున్న ఏపీ పాస్టర్స్ ఫెలోషిప్ నేతలు

ఏలూరు టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సమాజంలోని అన్ని వర్గాలకూ మేలు చేకూరుతుందని, ప్రజలందరి అభ్యున్నతికి పాటు పడుతున్న సీఎం జగనన్నకు క్రైస్తవులంతా అండగా ఉంటారని ఏపీ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు తెలిపారు. ఏలూరు శ్రీరామ్‌నగర్ క్యాంపు కార్యాలయంలో ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నానిని ఏపీ పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వారంతా ఎమ్మెల్యేను కలిసి విజయానికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముఖ్యమంత్రిగా మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తారని, ఎమ్మెల్యే ఆళ్ల నాని, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్, జిల్లాలోని ఎమ్మెల్యే అభ్యర్థులు విజయం సాధించాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్లు పాల్గొన్నారు.

జగన్ హయాంలో బీసీలకు పెద్దపీట



సమావేశంలో కారుమూరి సునీల్‌ను పరిచయం చేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు



సమావేశానికి హాజరైన ప్రజలు

ఎంపీ అభ్యర్థి సునీల్ కుమార్

టి.నర్సాపురం : ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని కోరుకున్న వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ అన్నారు. టి.నర్సాపురం మండలం బొర్రంపాలెంలో గురువారం రాత్రి జెడ్పీటీసీ సామంతపూడి బాలసూర్యనారాయణరాజు అధ్యక్షతన బొర్రంపాలెంలో ఏర్పాటుచేసిన బీసీల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతరకరణ శుద్ధితో పనిచేస్తానని, ప్రజల మధ్యే ఉంటూ సమస్యలు తెలుసుకుంటూ మూడు నెలలకొకసారి పోలవరం నియోజకవర్గంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తానని ప్రకటించారు. పోలవరం నియోజకవర్గం వెనక్కి ఉన్నందున ఈ నియోజకవర్గానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తానన్నారు. 25 ఎంపీ స్థానాల్లో 12 మంది బీసీలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవకాశమిచ్చారని, రాజ్యసభలో నలుగురికి స్థానం కల్పించారని వివరించారు. బీసీలకు పెద్దపీట వేసింది జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల పార్టీ, పేదల పార్టీ వైఎస్సార్‌సీపీ అన్నారు. జగన్ ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి బీసీలకు తోడ్పాటు అందిస్తున్నారని చెప్పారు. ఎంపీటీసీ నుంచి అన్ని పదవుల్లోనూ బీసీలకు 50 శాతం స్థానం కల్పిస్తున్నారని కొనియాడారు. బీసీలను రాజ్యాధికారంలోకి నడిపింది జగనన్నే అన్నారు. బీసీలంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదని.. బ్యాక్ బోన్ క్యాస్ట్ అని పలువురు బీసీ నాయకులు ఉద్ఘాటించారు. టీడీపీని ఓడించి బంగాళాఖాతంలో కలిపాలని చలమోలు అశోక్‌గౌడ్ పిలుపునిచ్చారు. బీసీలను మోసగించే పార్టీ టీడీపీ అని గోరుముచ్చు గోపాలయాదవ్ విమర్శించారు. అన్నదమ్ముల్లా కలిసి ఉన్న ఎస్సీలను, బీసీలను, రెచ్చగొట్టి విడదీసే హీనచరిత్ర చంద్రబాబు నాయుడుదని, చంద్రబాబుకు బుద్ధి చెప్పాలని జెట్టి గురునాథరావు పిలుపునిచ్చారు. సమావేశంలో నౌడు వెంకటరమణ, ముగిరాజు జిల్లా అధ్యక్షులు ముత్యాలరావు, వాసిరెడ్డి మధు, శ్రీనివాసరెడ్డి, దాసరి రాంబాబు, ఒంటిపల్లి వెంకటేశ్వరరావు, గొంతు అంజిబాబు, గంగబోయిన అచ్యుతరావు, జెల్లా మూర్తి, యర్రా గంగాధరరావు, శ్రీను, కన్నం సర్వేశ్వరరావు, ఉమ్మడి తేజ, వైస్ ఎంపీపీ బుర్ల దివ్యభారతి, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఘనంగా సెయింట్ జోసెఫ్ కళాశాల దినోత్సవం

పెదవేగి : సెయింట్ జోసెఫ్ దంత కళాశాల గురువారం కాలేజీ డే ఘనంగా నిర్వహించారు. గురువారం పెదవేగి మండల దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ దంత కళాశాల దినోత్సవానికి ముఖ్య అతిథిగా ఖమ్మం పీఠాధిపతులు మోస్ట్ రెవరెండ్ బిషప్ సగిలి ప్రకాష్ పాల్గొనగా, ఏలూరు పీఠాధిపతులు మోస్ట్ రెవరెండ్ బిషప్ జయరావు పొలిమేర అధ్యక్షత వహించారు. కళాశాల కరస్పాండెంట్, సెక్రెటరీ ఫాదర్ జి మోజెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 2023 -24 సంవత్సరపు కళాశాల రిపోర్టు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ స్లీవరాజు సమర్పించారు.

విశ్వసనీయతకు మారుపేరు జగన్‌మోహన్‌రెడ్డి



నాగులగూడెంలో ప్రచారం చేస్తున్న కంభం విజయరాజు



టెక్కినవారిగూడెంలో విజయరాజుకు మహిళల స్వాగతం

జంగారెడ్డిగూడెం రూరల్: మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలను గత ఐదేళ్లలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారని, మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి చేసుకునేలా ప్రజలంతా ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు కోరారు. జంగారెడ్డిగూడెం మండలం నాగులగూడెం, పైడిపాక, రామయ్యపేట, టెక్కినవారిగూడెం గ్రామాల్లో గురువారం విజయరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజల వద్దకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా కారుమూరి సునీల్ కుమార్‌ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మహిళలు హారతులు పట్టి, పార్టీ శ్రేణులు భారీ ర్యాలీలతో విజయరాజుకి స్వాగతం పలికారు. విజయరాజు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తూ వస్తే, సీఎం జగన్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేశారని కొనియాడారు. మ్యానిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా జగన్ భావించి పథకాలను అర్హులకు అందించారని చెప్పారు. విశ్వసనీయతకు మారుపేరు జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. 2024 ఎన్నికల్లో పేదల సంక్షేమానికి మరిన్ని పథకాలను చేరవ చేస్తూ మ్యానిఫెస్టోతో ముందుకు వచ్చారని తెలిపారు. నవరత్నాల పథకాలతో ప్రతి కుటుంబానికీ లబ్ధి చేకూరిందన్నారు. సంక్షేమం , అభివృద్ధి మున్ముందు రాష్ట్రంలో కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ ఉండాని విజయరాజు తెలిపారు. సర్పంచ్‌లు గురజాల ధర్మావతి, మణికె వెంకటలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, రెడ్డిక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దల్లి జ్యోతికా రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ గురజాల పార్థసారథి, ఎంపీటీసీలు కొయ్య రమారెడ్డి, తానిగడప నిర్మల కుమారి, స్టేట్ ఉమెన్ కార్పొరేషన్ డైరెక్టర్ గోలి వెంకట రత్నం, ఉప సర్పంచ్ మట్టా కరుణ, వైఎస్సార్ సీపీ నాయకులు మల్నీడి బాబి, నిట్టా బాలయ్య, గంజి వినోద్, మణికె సత్యనారాయణ, ప్రొద్దుటూరి మోహనరావు, గోలి శ్రీనివాసరెడ్డి, యమసాని రామిరెడ్డి, దాసరి సత్యనారాయణ, గురజాల రమణయ్య, గోలి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

దోచుకోవడమే టీడీపీ అజెండా



ద్వారకాతిరుమలలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



రామన్నగూడెంలో ప్రచారం చేస్తున్న పాకలపాటి త్యాగ భీమేశ్వరరావు, తదితరులు

ద్వారకాతిరుమల: దోపిడీయే టీడీపీ ప్రధాన అజెండా అని హోం మంత్రి, వైఎస్సార్ సీపీ గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత కుటుంబ సభ్యుడు కొండవీటి ఆశీర్వాదం అన్నారు. మండల కేంద్రమైన ద్వారకా తిరుమలలో గురువారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో అయన స్థానిక పార్టీ నాయకులతో కలిసి గడపగడపకు వెళ్లి జగనన్న ఐదేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. పథకాలు కొనసాగాలంటే జగనన్నకు ఓటేయాలన్నారు. చంద్రబాబు అమలుకు సాధ్యం కాని అబద్ధపు హామీలతో మ్యానిఫెస్టో తయారు చేసి, ప్రజలను మరోసారి వంచించేందుకు సిద్ధమయ్యారని ఆరోపించారు. బీజేపీ వారు సైతం చంద్రబాబు మ్యానిఫెస్టోను తిరస్కరించిన విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. పొరబాటున టీడీపీ అధికారంలోకి వస్తే జన్మభూమి కమిటీలు వస్తాయని, వాటితో ప్రజలకు మళ్లీ కష్టాలు మొదలవుతాయని హెచ్చరించారు. అమలు చేసే పథకాలనే జగనన్న మ్యానిఫెస్టోలో పెట్టారని వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గోపాలపురం ఎమ్మెల్యేగా తానేటి వనితను, రాజమండ్రి ఎంపీగా గూడూరి శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అచ్యుత ఏసుబాబు, మండల యూత్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, బొండాడ సాత్యకిరావు, రుద్ర శివాజీ, ఉక్కుర్తి వెంకట్రావు, చిలుకూరి చంద్రం, చెన్నూరి రామకృష్ణ, దూలపల్లి ప్రసాద్, పానమాల ఉమామహేశ్వరరావు, పీవీ బ్రదర్స్, రామాయణం నాగాచారి, వెజ్జు వేణు, కొల్లి సుబ్బారావు, చిలుకూరి వెంకన్న, ములకాల పెద్ద పానకాలు, చిలుకూరి నాగ సుబ్రహ్మణ్యం, పులవర్తి శ్రీను, పులవర్తి నాగరాజు, లింగాల ఏసు తదితరులున్నారు.

ఫ్యాను గాలికి కూటమి కొట్టుకుపోవడం ఖాయం



చింతలపూడిలో ప్రచారం చేస్తున్న ముస్లిం మైనార్టీలు, పార్టీ కార్యకర్తలు



ప్రగడవరం కొత్త చెరువులో ఉపాధి కూలీలతో పార్టీ నాయకులు

చింతలపూడి : ఫ్యాను గాలికి టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల కూటమి కొట్టుకుపోవడం ఖాయమని వైఎస్సార్ సీపీ ముస్లిం మైనార్టీ నాయకులు పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కంభం విజయరాజు, కె.సునీల్ కుమార్ యాదవ్‌ల గెలుపు కోరుతూ వారు గురువారం చింతలపూడి పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకూ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓట్లేయాని అభ్యర్థించారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే జగన్‌ను మరోసారి సీఎం చేసుకోవాలని కోరారు. జగన్‌పై విమర్శలు చేస్తోన్న చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లకు ప్రజలు ఓటు ద్వారా బుద్ధిచెబుతారని నాయకులు పేర్కొన్నారు. ప్రచారంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఎండీ సాదిక్, ఎండీ జిలాని, హాజీ, ఎండీ రవూఫ్, ఇక్బాల్, భక్షు, అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

- ప్రగడవరం పంచాయతీలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ జ్ఞానారెడ్డి, గోలి రామకృష్ణారెడ్డి, నల్లగోపు సత్యనారాయణ, తోట రాంబాబు తదితరులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. విజయరాజు, సునీల్ కుమార్ యాదవ్‌లను ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

దేవదాయ ధర్మాదాయ శాఖ

భూములు టెండరు కమ్ బహిరంగ వేలం ప్రకటన

[illegible]

క్ర.సం	భూమి వున్న గ్రామము	సర్వే నెం. ఎ.సెంట్లు	పాట ధరావత్తు రూ.	కాలపరిమితి
1	[illegible]	[illegible] ఎ.1.57; [illegible] ఎ.4.00	రూ.15000/-	3 సంవత్సరాలకు 2024-2025 to 2026-2027
2	[illegible]	[illegible] ఎ.0.38; [illegible] ఎ.1.06	రూ.[illegible]/-	
3	[illegible]	[illegible] ఎ.2.91	రూ.8000/-	

[illegible]
స్థలం : చింతలపూడి
తేది.08.05.2024
ఫిట్ పర్సన్
సెల్: [illegible]

దేవదాయ ధర్మాదాయ శాఖ

భూములు /షాపులు టెండరు కం బహిరంగ వేలం ప్రకటన

[illegible]

క్ర.సం	షాపు నెం.	విస్తీర్ణం	ధరావత్తు సొమ్ము	లైసెన్సు కాలపరిమితి
1	షాపు నెం.1	[illegible]	[illegible]	[illegible]
2	షాపు నెం.2	[illegible]	[illegible]	

క్ర.సం	భూమి వున్న గ్రామము	సర్వే నెం. ఎ.సెంట్లు	పాట ధరావత్తు రూ.	కాలపరిమితి
1	[illegible]	[illegible]	[illegible]	3 సంవత్సరాలకు 2024-2025 to 2026-2027
2	[illegible]	[illegible]	[illegible]	
3	[illegible]	[illegible]	[illegible]	

[illegible]
స్థలం : చింతలపూడి
తేది.08.06.2024
కార్యనిర్వహణాధికారి
సెల్: [illegible]

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పోలవరం డివిజన్
9951602915 (పోలవరం)
9505508399 (చింతలపూడి)
Office mail : tpgadvt@gmail.com